# మీ ప్రాణ స్నేహితుడి గురించి వ్రాయండి

నా ప్రాణస్నేహితుడి పేరు విశ్వ. నేనూ, విశ్వ చిన్నప్పటి నుంచి ఒకే పాఠశాలలో చదువుకున్నాం. మేము ప్రతి ఆదివారం మా అమ్మానాన్నలతో మా ఇంట్లో ఆడుకునేవారము. మేము అన్నం తినే ఇప్పుడు పాఠశాలలో ఒకే చోట కూర్చొని అన్నం తినేవారము. కబుర్లు కూడా చెప్పుకునేవారము. నేను కువైత్‌కు వచ్చిన తరువాత కూడా మా స్నేహం విడిపోలేదు. మేము ఈ మెయిల్ ద్వారా ఉత్తరాలు పంపించుకుంటాం. ప్రతి నెల నెలా ఫోను ద్వారా మాట్లాడుకుంటాం. విశ్వ ఎక్కడి కయినా యాత్రలకు వెళ్లినప్పుడు నన్ను కూడా పిలుస్తాడు. నా మిత్రుని తల్లిదండ్రులతో నాయొక్క తల్లిదండ్రులకు కూడా స్నేహం ఏర్పడింది.

నాకు విశ్వలో నచ్చిన విషయాలు.

* వాడు చాలా నెమ్మదిగా ఉంటాడు. శాంతస్వభావం కలవాడు.
* వాడు ప్రతిరోజు క్రమం తప్పకుండా స్కూలుకు వస్తాడు.
* ఆటలలో పోట్లాడడు.
* బాగా చదువుతాడు.
* ఆడుకునేటప్పుడు చాలా సహకరిస్తాడు.
* గృహకార్యం కూడా క్రమంగా చేస్తాడు.

- సుధీష్
VIII C
కువైత్